నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కె. జెండగే

రాయగిరిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

భువనగిరికలెక్టరేట్, ఏప్రిల్ 25 : ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ హనుమంతు కె. జెండగే సూచించారు. బుధవారం పట్టణంలోని రాయగిరిలో డీసీపీ రాజేశ్‌చంద్రతో కలిసి నిర్వహించిన ఫ్లాగ్‌మార్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సీ విజిల్ యాప్ ద్వారా చేయవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అమరేందర్ పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 25 : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన కుంచం ఉప్పలయ్య(53) గురువారం చెరువులో మునిగి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పలయ్య బతుకుదెరువు కోసం కొంత కాలం క్రితం భువనగిరికి వచ్చి పట్టణంలోని అర్బన్ కాలనీలో నివాసముంటున్నాడు. ఈ నెల 23న స్వగ్రామంలో జరిగే ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో వెళ్లాడు. గురువారం భార్య జయమ్మతో కలిసి భువనగిరికి తిరిగి వస్తూ గ్రామ చెరువు వద్ద గాలంతో చేపలు పట్టేందుకు అందులో దిగాడు. కాలు జారి చెరువులో పడి నీటిలో గల్లంతయ్యాడు. జయమ్మ కేకలు వేయడంతో స్థానికులు వచ్చి చెరువులో వెతికినా ఉప్పలయ్య ఆచూకీ కనిపించలేదు. రూరల్ పోలీసులు, ఎన్‌డీఆర్‌ఎ సిబ్బంది నాలుగు గంటల పాటు శ్రమించి ఉప్పలయ్య మృతదేహాన్ని చెరువు నుంచి బయటికి తీశారు.

మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

వివాహేతర సంబంధానికి అడ్డు చెబుతున్నారని..

- ఉరేసుకొని ఇద్దరి బలవన్మరణం

రాజాపేట, ఏప్రిల్ 25 : తమ వివాహేతర సంబంధానికి కుటుంబ సభ్యులు అడ్డు చెబుతున్నారని.. ఇద్దరు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజాపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపేటకు చెందిన చింతల పులేందర్(45) వరికోత యంత్రం నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య కొండమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పులేందర్‌కు కొంత కాలం క్రితం రాజాపేటకు చెందిన కనకలక్ష్మి(35)తో పరిచయం ఏర్పడింది. అదికాస్తా వివాహేతర సంబంధంగా మారింది. విషయం తెలుసుకున్న పులేందర్ భార్య కొండమ్మ భర్తను మందలించింది. కానీ పులేందర్ మాత్రం కనకలక్ష్మిని ఇంటికి తీసుకొస్తాను.. అందరం కలిసి ఉందామంటూ భార్యపై ఒత్తిడి తెచ్చాడు. అయితే విషయం గ్రామ పెద్దలకు చెబుతానని కొండమ్మ బెదిరించింది. దాంతో పులేందర్, కనకలక్ష్మిని తన ఇంట్లోకి తీసుకెళ్లి ఇద్దరూ కలిసి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొండమ్మ స్థానికుల సాయంతో వారిని కిందికి దించి కొన ఊపిరితో ఉన్న ఇద్దరిని ఆలేరు దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే వారు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

బ్యూటీషియన్ కోర్సుకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 25 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ సాయిలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కాలపరిమితితో కూడిన కోర్సులో శిక్షణ కోసం పదవ తరగతి పాసైన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు సర్టిఫికెట్ల జిరాక్స్, పాస్ పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డ్‌తో మే 1న ఉదయం 10 గంటలకు స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. వివరాలకు 9133908000, 9133908111, 913390 8222, 9948466111 సెల్ ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆమె సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్ఓ

మునుగోడు :సింగారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు

మునుగోడు,ఏప్రిల్ 25 : గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని సింగారం, జమస్తాన్‌పల్లి గ్రామాల్లో ఎఫ్‌పీఓ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వాహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 35,403 మంది రైతుల నుంచి 22,8991మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు.

ఆయన వెంట సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు, ఏడీఏలు హుస్సేన్‌బాబు, ఎల్లయ్య, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, డీటీ విజయలక్ష్మి, ఏఈఓ నర్సింహ, ఎఫ్‌పీఓ సీఈఓ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్లు

- నల్లగొండ స్థానానికి 57 మంది అభ్యర్థులు 114 సెట్ల నామినేషన్ల దాఖలు

నల్లగొండ, ఏప్రిల్ 25 : లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారం ముగిసింది. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి సంబంధించి 57 మంది అభ్యర్థులు 114 సెట్లతో నామినేషన్లు దాఖలు చేశారు. పలుపార్టీలు, పలువురు స్వతంత్రులు నామినేషన్లు వేశారు. శుక్రవారం స్క్రూటినీ, 29న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించనున్నారు. మే 13న పోలింగ్, జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు.

అభ్యర్థుల వివరాలు

1. దేశగోని సాంబశివగౌడ్ –తెలంగాణ యువశక్తి 2. అంజనపల్లి రవి–స్వతంత్ర 3. వీరబ్రహ్మం రవి–ప్రజా ఏక్తా పార్టీ, 4. సోమగాని నరేందర్–స్వతంత్ర, 5. లింగాల శ్రీనివాస్–స్వతంత్ర 6. కొండూరు సత్యనారాయణ–స్వతంత్ర, 7. చిలుక రాంబాబు–నేషనల్ పీపుల్స్ పార్టీ 8. నూకల నర్సింహారెడ్డి–బీజేపీ(డమ్మీ), 9.గంగిరెడ్డి కోటిరెడ్డి–స్వతంత్ర,10. మేకల రఘురాంరెడ్డి–యుగతులసీ పార్టీ 11.నందిపాటి జానయ్య–తెలంగాణ సకల జనుల పార్టీ 12. కంచర్ల భూపాల్‌రెడ్డి–బీఆర్ఎస్(డమ్మీ), 13. షేక్ రషీద్–జై భారత్ నేషనల్ పార్టీ, 14. కిన్నెర యాదయ్య–స్వతంత్ర 15. సుంకరి లింగయ్య–సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా,16.షేక్ అబ్దుల్ మాలిక్–స్వతంత్ర, 17. అంజనపల్లి రవి–స్వతంత్ర, 18. లింగం కృష్ణ–స్వతంత్ర, 19. పాలకూరి రమాదేవి–స్వతంత్ర, 20. మర్రి నేహామియా–స్వతంత్ర, 21. పెరుమాళ్ల వెంకన్న–ఇండియా ప్రజాబంధు పార్టీ, 22. గోలి సైదులు–స్వతంత్ర, 23. కుందారపు శ్రీకాంత్–స్వతంత్ర, 24. వంగపల్లి కిరణ్–రిపబ్లికన్ సేన, 25. జిల్లా రవి–స్వతంత్ర, 26. శిరసాల శీనయ్య–బహుజన ముక్తి పార్టీ, 27. కుందూరు జానారెడ్డి–కాంగ్రెస్(డమ్మీ), 28. అక్రూరి వెంకటేశం–స్వతంత్ర, 29. బాదె నర్సయ్య–స్వతంత్ర, 30. శానంపూడి సైదిరెడ్డి–బీజేపీ, 31. తిరుగుడు రవికుమార్–స్వతంత్ర, 32. రచ్చ సుభద్రారెడ్డి–సోషలిస్టు పార్టీ, 33. పనుగోటు లాల్ సింగ్– స్వతంత్ర, 34. విరిగినేని అంజయ్య–బీఎస్పీ, 35. కుందూరు రఘువీర్–కాంగ్రెస్), 36. వస్కుల మట్టయ్య–మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, 37. లింగిడి వెంకటేశ్వర్లు–ప్రజా వాణి పార్టీ, 38. షేక్ ఉస్మాన్–స్వతంత్ర, 39.కంచర్ల కృష్ణారెడ్డి–బీఆర్ఎస్, 40. ధరావత్ మోతీలాల్–స్వతంత్ర, 41. నూనె సురేశ్–స్వతంత్ర, 42. తలారి రాంబాబు–ధర్మ సమాజ్ పార్టీ, 43. పోతుల ప్రార్థన–స్వతంత్ర,44. పోతుల యాదగిరి–స్వతంత్ర, 45. పాలకూరి రవి–స్వతంత్ర, 46. సంపంగి అఖిల్–స్వతంత్ర, 47. పాలిశెట్టి వెంకటేశ్వర్లు–స్వతంత్ర, 48.సుంకరి రమేశ్–స్వతంత్ర, 49.రెల్ల పెద్ద నర్సింహారావు–స్వతంత్ర,50. చీదెళ్ల వెంకటసాంబశివరావు–స్వతంత్ర, 51.నాగపుల్లారావు ఏద–అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రి ఫామ్స్ పార్టీ, 52.మారం వెంకటోరెడ్డి–స్వతంత్ర, 53. తండు ఉపేందర్–స్వతంత్ర, 54.పనస వెంకటేశ్వర్లు–స్వతంత్ర, 55.చొల్లేటి ప్రభాకర్–స్వతంత్ర,56. కుక్కల వెంకన్న–స్వతంత్ర, 57.బండారు నాగరాజు–స్వతంత్ర.

ఓటుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన
- సీబీసీ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన ప్రారంభం

మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, ఏప్రిల్ 25 : ప్రతి ఓటరూ నిజాయితీతో ఓటు వేసి చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించే నిమిత్తం కేంద్ర సమాచార–ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన 3 రోజుల ఛాయా చిత్ర ప్రదర్శన (ఫొటో ఎగ్జిబిషన్) ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య మహోత్సవం వంటి ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడంలో ఓటర్లు తమవంతు పాత్ర పోషించాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటితో పాటు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు ఓటరు చైతన్యం పై స్వయంగా రచించి రూపొందించిన పాటను పాడి వినిపించారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడు వెంకటేశ్వర్లు, సీబీసీ జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు, ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అరుణ్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభిస్తున్న తేరటుపల్లి హనుమంతు

చిట్యాల, ఏప్రిల్ 25 : ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు అన్నారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో చిట్యాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బొబ్బని లవకుమార్, గడగోజు ఎల్లాచారి, నందిపాటి హరీశ్, నర్ర ఉపేందర్‌రెడ్డి, ఎదుళ్ల నర్సిరెడ్డి, అంజనపల్లి శివసాయి, ప్రవీణ్ పాల్గొన్నారు

ఈదమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న శ్రీనివాస్

చిట్యాల, ఏప్రిల్ 25 : మండలంలోని చిన్నకాపర్తి వడ్డెర కులదైవం ఈదమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఇమడపాక భిక్షపతి–సత్తమ్మ జ్ఞాపకార్థం వారి కూతురు, అల్లుడు చెన్నపాక పద్మ, శ్రీనివాస్ గురువారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, శిరస్సు రాములు, ఇద్దయ్య, హనుమయ్య, అంజయ్య, ఎల్లయ్య, వరికుప్పల బుచ్చయ్య, బోదాసు శ్రీను, పల్లపు ప్రశాంత్, ఇరగదిండ్ల రాజు, నగేశ్, మల్లేశ్, మారయ్య, నర్సింహ పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీల సంఘం మండల కార్యవర్గం

శాలిగౌరారం, ఏప్రిల్ 25 : తాపీ మేస్త్రీల సంఘం మండల కమిటీని గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్లపెల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా పనికెర యల్లయ్య, కందుకూరి సైదులు, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కాంతయ్య, సహాయ కార్యదర్శులుగా సూరారం సైదులు, నూకబత్తిని లింగయ్య, అంకర్ల సతీశ్, పోయిలపాక యల్లయ్య, కోశాధికారిగా ఎర్ర రాములుతో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు.

వేసవి సెలవులు ఇవ్వాలని వినతి

రామగిరి, ఏప్రిల్ 25: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులను ఇవ్వాలని కోరుతూ గురువారం తెలంగాణ గవర్నమెంట్ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీజీటీఏ) ఆధ్వర్యంలో ఎంజీ యూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రత దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, అధ్యాపకుల కోరిక మేరకు మే 10 నుంచి జూన్ 23వరకు సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీజీసీజీటీఏ ఎంజీయూ కోఆర్డినేటర్ యాదగిరిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మునీర్ తదితరులున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 25 : దేవరకొండ పట్టణంలోని జంగాల కాలనీ సమీపంలో డంప్ చేసిన 32 క్వింటాళ్ల రేషన్ బియ్యం గురువారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు దేవరకొండ డిప్యూటీ తాసీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు తనిఖీ చేయగా పట్టుబడినట్లు చెప్పారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, అక్రమంగా రేషన్ బియ్యం తరలించినా సెల్.9848849126కు సమాచారం అందించాలని కోరారు. పట్టుబడిన బియ్యాన్ని దేవరకొండ గోదాములో అందజేసినట్లు పేర్కొన్నారు.

పట్టుబడిన బియ్యం డిప్యూటీ తాసీల్దార్

మే 8లోపు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

- చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

మునుగోడు,ఏప్రిల్ 25: ఓటరు స్లిప్పులను మే8 లోపు పంపిణీ చేయాలని చండూర్ ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సూచించారు. తాసీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరుకు సమాచార స్లిప్పు లు అందజేయాలన్నారు. మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లుకు తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు గుర్రంపోడ్ విద్యార్థి

గణేశ్

గుర్రంపోడ్,ఏప్రిల్ 25 : మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలకు చెందిన విద్యార్థి భాషం గణేశ్ జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.అపర్ణ, పీఈటీ జి. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరిలో సిద్దిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపడంతో జాతీయ స్థా యి ఎస్ఎఫ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 27న హర్యానాలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ 19 విభాగంలో నెట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. గణేశ్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

రామగిరి, ఏప్రిల్ 25 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి, ఇంటర్మీడియట్ 2023–24 విద్యా సంవత్సరం వార్షిక ప రీక్షలు గురువారం ఉమ్మడి జిల్లా వ్యా ప్తంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీఈఓ భిక్షపతి వెల్లడించారు. పరీక్షల్లో ఎలాంటి తప్పులకు పాల్పడిన వారిపై విద్యాశాఖ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మలేరియా నివారణ ర్యాలీ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక పట్టణ కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జి.రామకృష్ణ దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మలేరియా నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీరాములు, సర్‌రోనాల్డ్‌రాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

తిప్పర్తి, ఏప్రిల్ 25: ఆగి ఉన్న లారీని మరో లారీ వెనుక నుంచి ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని దుప్పలపల్లి సమీపంలో గురువారం జరిగింది. తిప్పర్తి ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్నా లారీ దుప్పలపల్లి సమీపంలో ఆగి ఉన్న లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ నాగుల్ మీరా (53) బలమైన గాయాలయ్యాయి. క్లీనర్ వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి. దాంతో నల్లగొండకు చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తీసుకెళ్లగా అక్కడ మృతి చెందాడు. కుమారుడు యూనుస్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లిక్కర్ పట్టివేత

మండలంలోని గంగన్నపాలెం గ్రామంలో ఓ బెల్ట్ దుకాణంలో దాడి చేయగా 22 బీర్లు, 15క్వార్టర్ బాటిల్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. సంబంధిత వ్యక్తి ప్రశాంతిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు మోగిన నగారా

- ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మే 2న నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ
- మే 27న పోలింగ్.. జూన్ 5న కౌంటింగ్
- లోక్‌సభ ఎన్నికలతో పాటు పార్టీలకు మరో టాస్క్

నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 25(నమస్తే తెలంగాణ) : ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల హడావుడి కొనసాగుతుండగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికకు నగారా మోగింది. ఇక్కడ ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. 2027 మార్చినాటికి మిగిలి ఉన్న కాలానికి ఎన్నిక నిర్వహించనున్నారు. గురువారం కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నిక కోసం షెడ్యూల్‌ను విడుదల చేసింది. వచ్చే నెల రెండో తేదీన నోటిఫికేషన్ వెలువరించి అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 10న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 13వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు విధించారు.

4,61,806 మంది ఓటర్లు

ఈ నెల 7 తేదీన ఓటర్ల తుది జాబితాను వెల్లడించారు. మొత్తం 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. వీరిలో మహిళా ఓటర్లు 1,74,794 మంది, పురుషులు 2,87,007 మంది, ట్రాన్స్‌జెండర్లు ఐదుగురు ఉన్నారు. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల ఓటర్లతో పోలిస్తే ఈ సారి సుమారు 45 వేల మంది ఓటర్లు తగ్గారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం మొత్తం 12 జిల్లాలతో కూడి ఉన్నది. పై మూడు ఉమ్మడి జిల్లాలతోపాటు సిద్దిపేట జిల్లాలోని నాలుగు మండలాలు కూడా ఇందులో ఉన్నాయి. ఉమ్మడి జిల్లాల ప్రకారం పట్టభద్రుల ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే... నల్లగొండ జిల్లాలో 1,65,778 మంది, ఖమ్మం జిల్లాలో 1,23,504 మంది, వరంగల్ జిల్లాలో 1,67,853 మంది, సిద్దిపేట జిల్లాలో 4,671 మంది ఉన్నారు.

ఆది నుంచి బీఆర్ఎస్‌దే విజయం

పట్టభద్రుల నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి 2007, 2009, 2015, 2021లలో మొత్తం నాలుగు సార్లు ఎన్నిక జరుగగా అన్నిసార్లు బీఆర్ఎస్ పార్టీనే విజయం సాధించింది. 2021 మార్చిలో జరిగిన ఎన్నికలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దాంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల్లో తలమునకలై ఉన్న రాజకీయ పార్టీలు ఈ ఉప ఎన్నికలపై దృష్టి సారించక తప్పేలా లేదు. రెండు ఎన్నికలతో మరింత సందడి నెలకొననుంది.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర

కట్టంగూర్, ఏప్రిల్ 25: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీ)పూర్ణచంద్ర అన్నారు. గురువారం తాసీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎల్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులకు ఎన్నికల నిర్వాహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ప్యాన్లు, మూత్రశాలు, నీడ తదితర సౌకర్యాలు కల్పించా లన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్‌లను అందజేయాలని సూచించారు. సమావేశంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, డీటీ సుకన్య, ఆర్ఐ సిరిగిరెడ్డి కుమార్‌రెడ్డి, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం

నల్లగొండ, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కేంద్ర ఎన్న